www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 29, మే 2025 పేజీలు: 04

## ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను పరిశీలించిన న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్



4వ పేజీలో..

# కవిత కెసిఆర్‌కు లేఖ వెనక మతలబ్ ఏమిటీ..?





తండ్రి కొడుకులు, కూతుళ్లతో ప్రతి కుటుంబంలో చిన్న చిన్న పొరపొచ్చలు రావడం కొడవలు జరుగడం, ఉత్తరాలు, ఫోన్‌లో సంభాషణలు జరుగడం మామూలే... కానీ ఇక్కడ కేసీఆర్ అనే వ్యక్తి సాధా సీదా మనిషి కాదు.అందుకే ఆ లేఖ ప్రతులు బయటకు రావడంతో ఇంత వైరల్ అయింది. ఇప్పుడు ఆ లేఖపై తెలంగాణ రాష్ట్రంలో వాడి వేడిగా చర్చ జరుగుతుంది.కేసీఆర్ మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడమే కాకుండ యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని ఉద్రేకపరిచి తెలంగాణ సాధించే వరకు దిశానిర్ధేం చేశాడు. అంతేకాకుండ తెలంగాణ సిద్దించినంక రెండు దఫాలు (పదేళ్లు)అధికారంలో ఉన్నాడు. మిగతా 2లో..

ఫోకస్ మార్క్..
విత్ జర్నలిస్ట్ మాంకాలి తరుణ్ (ఫోకస్ టీవీ, నేటి ఫోకస్‌న్యూస్ తెలుగు డిజిటల్ దిన పత్రిక చైర్మన్, చీఫ్ ఎడిటర్)

సంపాదకీయం

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



- టాస్క్ ఫోర్స్ టీం హెచ్చరిక

పెద్దమందడి, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 28:

పెద్దమందడి మండలంలో రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు హెచ్చరించారు. బుధవారం పెద్దమందడి, మణిగిల్ల గ్రామాల్లోని ఫర్టిలైజర్ షాపులను టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు ఎస్సై శివకుమార్, వ్యవసాయ అధికారి సైదులు యాదవ్, ప్రొబేషనరీ ఎస్సైలు జరిపిన ఆకస్మిక తనిఖీల్లో మిగతా 2లో..

# 30న ఉచిత క్యాన్సర్, హృదయ సంబంధిత వైద్య శిబిరం

- పేదప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- సదాశివపేట రోటరీ క్లబ్ అధ్యక్షులు ఓదెల ప్రభు గుప్త



# కవిత కెసీఆర్‌కు రాసిన లేఖ వెనుక మతలబ్ ఏమిటీ?

(మొదటిపేజీ తరువాయి..)

ఉద్యమకాలంలో ఆవిర్భవించిన టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్ పార్టీగా నామకరణం చేసి దేశ రాజకీయాలను ఒక మలుపు తిప్పుతానని కలలుకన్నాడు.కానీ ఊహించని విధంగా రాష్ట్ర ఎన్నికల్లో ఓటమి సవిచూసి ఇంటికే (ఫాంహౌజ్‌కే) పరిమితం అయ్యాడు.ఈ రెండేండ్ల క్రమంలో కొడుకు ఎమ్మెల్యే కేటీఆర్, కూతురు ఎమ్మెల్సీ కవిత,అల్లుడు ఎమ్మెల్యే హరీష్‌రావులే రాష్ట్ర రాజకీయాలలో కీలకంగా ఉంటూ అసెంబ్లీలో అధికారపార్టీని ప్రశ్నిస్తున్న విషయం తెలిసిందే.అయితే అంతర్గతంగా కేటీఆర్, కవిత, హరీష్‌రావులు కెసీఆర్‌తో ఏమి మాట్లాడుతున్నారో తెలియదు కానీ. వాళ్లు పెట్టే ప్రతి ప్రెస్ మీట్‌లో మాత్రం కేసీఆర్‌ను ఆకాశానికి ఎత్తుతున్నారు. కేసీఆరే మా నాయకుడు,మళ్లి అధికారంలోకి వచ్చేది టీఆర్ఎస్ ప్రభుత్వమే అని ఊదరకొడుతున్నారు. అయితే ఇటీవల జరిగిన పార్టీ ఆవిర్భావ సభలో కేసీఆర్ చేసిన ప్రసంగంలో పాజిటీవ్, నెగిటీవ్‌లు ఉన్నాయని ముఖ్యంగా బీజేపీని ఎక్కువ విమర్శించలేదని ఎమ్మెల్సీ కవిత తన తండ్రి కేసీఆర్‌కు లేఖ రాశారు.ఇది ఎలా లీక్ అయిందో కానీ..ఈ లేఖ తెలంగాణ రాజకీయాల్లో పెద్ద ఎత్తున చర్చకు తావిస్తుంది.అయితే పార్టీలో కొందరు ఈ లేఖను బయట పెట్టారని ఇది కొత్తేమికాదు. నేను గతంలో చాలాసార్లు అలా లేఖ రాశాను. కేసీఆర్ నాయకత్వంలోనే పార్టీ ముందుకు వెళుతుంది అంటూ మీడియాతో కవిత అన్నారు. అమెరికా నుంచి వచ్చిన కవితకు స్వాగతం పలకడానికి కొందరు టీమ్‌గా వచ్చి కవితక్క అనే పోస్టర్లు ప్రదర్శించారు. సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తోన్న కవితక్కకు స్వాగతం అని బ్యానర్లు ప్రదర్శించారు. కవిత సీఎం అంటూ నినాదాలు చేశారు ఆమె అభిమానులు. కానీ ఎక్కడా బీఆర్ఎస్ జెండా కానీ, బీఆర్ఎస్ ఇతర నాయకుల ఫోటోలు కానీ లేవు. సాధారణంగా ఇలాంటి లేఖలు వచ్చినప్పుడు దానిపై ఖండనలు ఇస్తారు. కానీ రెండు రోజులు గడిచిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మౌనంగాఉండిపోయాయి. కేవలం బీజేపీ, కాంగ్రెస్‌లే మాట్లడాయి. మొత్తంగా కవిత ప్రకటనతో తాత్కాలికంగా లేఖ వ్యవహారం సద్దుమణిగినా, కేసీఆర్ దేవుడే.. కానీ ఆయన చుట్టూరా దెయ్యాలున్నారంటూ మరో మాట పేల్చారు కవిత. 'కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్లు బీజేపీకి,కాంగ్రెస్‌పార్టీలకు అని ద్వజమెత్తారు కవిత. కెసీఆర్‌పై సదాభిప్రాయం లేదని, కేటీఆర్, కవిత, హరీష్‌రావులలో సక్యత లేదని తేలిపోయింది. వీళ్లు పార్టీ పగ్గాలు చేపట్టేందుకు అంతర్గతంగా పోరాడుతున్నట్లు కనిపిస్తుంది. ఎవరైతే పార్టీ పగ్గాలు చేపట్టితే వచ్చే ఎన్నికల్లో తామే సీఎం అయ్యేందుకు మార్గం సుగమం అవుతుందనే దూర ఆలోచనతో ఉన్నట్లు సమాచారం.ఈనేపథ్యంలో ఎమ్మెల్సే కవిత కేసీఆర్‌కు రాసిన లేఖ ప్రాధన్యతను సంతరించుకుందనుటలో ఎలాంటి సందేహం లేదు.కవిత తన అన్న కేటీఆర్‌ను టార్గెట్ చేసినట్లా అనే సందేహం కలుగక మానదు.

# మహనీయుడు బోజెడ్ల రవి:సీపీఎం

**ఖమ్మం అర్బన్, (నేటి ఫోకస్ న్యూస్)-మే 28:** ఖమ్మం అర్బన్ మండలంలోని రామన్నపేట, దానవాయిగూడెం ప్రాంతంలోని అట్టడుగు వర్గాల ప్రజలకు అండగా ఉన్న మహనీయుడు బోజెడ్ల రవికుమార్ అని సీపీఎం పాలేరు డివిజన్ నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని రామన్నపేట కాలనీలో అమరజీవి బోజెడ్ల రవికుమార్ 27 వ వర్ధంతిని సీపీఎం రామన్నపేట శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా రవికుమార్ స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం సీపీఎం అర్బన్ మండల నాయకులు పడిగల నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో పలువురు సీపీఎం నాయకులు మాట్లాడారు. రామన్నపేట, దానవాయిగూడెం ప్రాంతాలలో బోజెడ్ల రవికుమార్ వారి తండ్రి వెంకట నారాయణ చేసిన సేవలను కొనియాడారు. సంపన్నుల కుటుంబంలో పుట్టిన అనుక్షణం అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు రవికుమార్ అన్నారు. తన జీవితాంతం పేదల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన పోరాట యోధుడు రవికుమార్ అన్నారు.చిన్న వయసులో రవి మరణించడం సీపీఎం పార్టీకి,వారి కుటుంబానికి,దానవాయిగూడెం,రామన్నపేట ప్రాంతానికి తీరని నష్టం మిగిల్చిందన్నారు.రవి కుమారుడు అజయ్ 27 సంవత్సరాలుగా ఎన్ని అడ్డంకులు ఎదురైనా వారి తండ్రి వర్ధంతిని నిర్వహించడం అభినందనీయమన్నారు. రవి ఆశయాలు నెరవేర్చేందుకు అజయ్ పడుతున్న తపన వెలకట్టలేనిదన్నారు.రవి కుమారుడు అజయ్ మాట్లాడుతూ....తమ తండ్రి మరణించి 27 ఏళ్లయినా తమ కుటుంబాన్ని ఇన్ని సంవత్సరాలుగా కంటికి రెప్పలా కాపాడుతూ ఆదరిస్తున్న సీపీఎం పార్టీకి, రామన్నపేట గ్రామ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు.భవిష్యత్తులో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు తాటికొండ శ్రీను,జక్కంపూడి కృష్ణ,పడిగల వీరయ్య, కూచిపూడి వెంకటేశ్వర్లు, వెంకట్రావు, గోపయ్య, షేక్ సర్వర్ మియా, కార్పొరేటర్ నిరంజన్, తిరపయ్య, భూక్య హరి సింగ్ తదితరులు పాల్గొన్నారు.




# మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ మృతికి పలు సంఘాల సంతాపం

**ఖమ్మం, (నేటి ఫోకస్ న్యూస్)-మే 28:** గుండెపోటుతో మృతి చెందిన వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కు పలు సంఘాలు సంతాపం ప్రకటించాయి. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపాయి. మదన్ లాల్ మృతి బంజారా జాతికి తీరని లోటు అని ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు పేర్కొన్నాయి. మదన్ లాల్ భౌతికకాయాన్ని సందర్శించి , ఆయా సంఘాల నాయకులు శ్రద్ధాంజలి ఘటించి , నివాళులర్పించారు. మదన్ లాల్ అంతిమయాత్రలు పాల్గొని , తుది వేడుకోలు పలికారు. లంబాడి హక్కుల పోరాట సమితి - నంగారా బేరి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ మాట్లాడుతూ సర్పంచ్ గా , ఎమ్మెల్యేగా మదన్ లాల్ చేసిన సేవలను కొనియాడారు. మదన్ లాల్ భౌతిక కాయ సందర్శనకు టిఆర్ఎస్ అధిష్టానం నుంచి ఎవరు రాకపోవడం విచారకరమన్నారు. మదన్ లాల్ అంతిమయాత్రను అధికారికంగా నిర్వహించకపోవడం బాధాకరమన్నారు. త్వరలో జిల్లా వ్యాప్తంగా మదన్ లాల్ సంస్మరణ సభలను నిర్వాహిస్తామని ప్రకటించారు. నివాళులు అర్పించిన వారిలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్ నాయక్ , పాలేరు ఇంచార్జ్ వీరన్న నాయ క్ , బహుజన జేఏసీ నాయకులు నాగేశ్వరరావు నాయక్ ,సంజీవరావు, రవి ,శ్రీనివాస్, నరేష్ ,రాము, నాగరాజు, వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి, జిల్లా గౌరవ సలహాదారులు కే. లక్ష్మి , నాయకులు బి. జ్యోతి, త్రివేణి, విజయ, లలిత, సరోజిని , కవిత, చందు , సుధా తదితరులు ఉన్నారు.





## మరికుంటలో 30న భగీరథ విగ్రహావిష్కరణ

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 28:** వనపర్తి జిల్లా కేంద్రంలోని తొమ్మిదో వార్డ్ మరికుంటలో ఈనెల 30న భగీరథుని విగ్రహావిష్కరణ చేయనున్నట్లు జిల్లా అధ్యక్షులు మోడల తిరుపతయ్య సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్క సాగర బంధువులు పాల్గొనాలని ఆయన తెలిపారు. జిల్లా నుంచి కాకుండా రాష్ట్రంలో సగర రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, ప్రధాన కార్యదర్శి గౌరిక సత్యం సాగర్, వనపర్తి స్థానిక ఎమ్మెల్యే మేగారెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, తదితల ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు. జిల్లాలోని ప్రతి ఒక్క సాగర బంధువులు మహిళా నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, యూత్ నాయకులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ భగీరథ మహర్షి కటోరమైనటువంటి తపస్సు చేసి దివి నుంచి భూమికి గంగను తీసుకొచ్చే ప్రయత్నం చేయడం జరిగింది. ఆ సందర్భంగా గంగామాత ప్రత్యక్షమై దివి నుంచి భువికి నేను నేరుగా వస్తే భూమండలం అల్లకల్లోలం అయితదని గంగా మాత భగీరథ మహర్షికి తెలపడం జరిగింది శివుడికి తపస్సు చేస్తే శివుని తలపై నేను గంగగా వాలి భూమి పైకి వస్తానని గంగామాత తెలపడం జరిగినది శ్రీ భగీరథుడు మళ్లీ శివుడికి ప్రత్యక్షం కావడం కోసం ఒంటి కాలుపై తపస్సు చేసి కటోరమైనటువంటి దీక్ష చేపడతాడు అప్పుడు శివుడు ప్రత్యక్షమై ఆ గంగను తన జటాజూటం పైకి తీసుకుని ఆ యొక్క నీరును సగరుల పైన పారిస్తానని భగీరథుని తపస్సుమిచ్చి చెప్పడం జరిగింది అప్పుడు గంగా మాత దివి నుంచి భువికి నీరుగా మారి రావడం జరుగుతుంది శివుడు ఆ గంగను తన శిరస్సుపై తీసుకొని అక్కడి నుంచి సగర వంశస్తులపై పారించడం జరుగుతది తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర సంగం ఉపాధ్యక్షులు చిలుక సత్యం సాగర్ వనపర్తి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పల్లె సత్యనారాయణ సాగర రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చీర్ల విష్ణు సగర వనపర్తి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు చీర్ల జనార్ధన్ సగర, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావుల నాగరాజు సాగర్, గొబ్బూరి చంద్రాయుడు సగర ఛీర్ల నాగేంద్రం సగర, టౌన్ యూత్ అధ్యక్షులు చీర్ల మహేష్ సాగర్, మద్రికుంట ప్రధాన కార్యదర్శి చీర్ల రాజు సగర కోశాధికారి మోడల శివసాగర్ ఉపాధ్యక్షులు యాదగిరి సాగర్ పట్టణ మాజీ అధ్యక్షులు చీర్ల పెదనాగులు సగర,అధ్యక్షులు చీర్ల ఆంజనేయులు. ప్రధాన కార్యదర్శి చీర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.




## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

(మొదటిపేజీ తరువాయి..)

డీలర్లకు పలు సూచనలు చేశారు. అమాయక రైతులకు నకిలీ విత్తనాలు తెచ్చి విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# తెలంగాణ వైతాళికుడు సురవరం

## -సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

తెలంగాణ గర్వించదగ్గ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. బుధవారం స్థానిక రేడియంట్ హై స్కూల్ లో సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో సురవరం 129వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ నిజాం పాలనను ధిక్కరిస్తూ తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవం కోసం తన ధన మాన ప్రాణాలను ఫణంగా పెట్టిన మహనీయుడు సురవరం ప్రతాపరెడ్డి అని కొనియాడారు. తెలంగాణ ప్రాంత విముక్తి కోసం ఆనాటి ప్రజలను చైతన్య పరచడానికి గోల్కొండ పత్రికను స్థాపించి నిజాం రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాన్ని అందులో ధైర్యంగా ప్రచురించారని తెలిపారు. సంస్కృతా%శీ %ధ్ర ఉర్దూ భాషలలో మంచి ప్రవేశమున్న సురవరం ఆంధ్రుల సాంఘిక చరిత్ర, గోల్కొండ కవుల సంచిక, హైందవ ధర్మవీరులు, హిందువుల పండుగలు మున్నగు రచనలు చేశారని గుర్తుచేశారు. న్యాయవాద వృత్తితో పాటు వనపర్తి మొట్టమొదటి ఎంఎల్ ఎ గా సురవరం సేవలు మరువరానివని శంకర్ గౌడ్ వివరించారు. ఈనాటి కార్యక్రమంలో సాహితీవేత్తలు కందూరు నారాయణ రెడ్డి జనజ్వాల బైరోజు చంద్ర శేఖర్ గంధం నాగరాజు డి.రాములు మద్దిలేటి రమేష్ గోపి కృష్ణవేణి నికిత సుశ్రత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# అనాధ పిల్లల మధ్య పుట్టినరోజు వేడుకలు

## ఆశ్రమానికి నిత్యావసర వస్తువులు అందజేత

వరంగల్ నేటి ఫోకస్ న్యూస్ మే 28







మా శెట్టి యుగేందర్, పావని దంపతుల కుమారుడు శ్రేయాంక్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా అనాధ పిల్లల మధ్య ఆనందంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. మా శెట్టి యుగంధర్ మాట్లాడుతూ మన ఇంటిలో జరిగే ఫంక్షన్స్ ( పెళ్లి రోజులు కానీ, పుట్టిన రోజులు కానీ పండుగలు గాని ఇంకా ఏ కార్యక్రమాలు అయినా ఆడంబరాలకు పోకుండా ఇలాంటి బీద పేద ప్రజల మధ్య జరుపుకోవాలని, ఇలాంటి అనాధ అభాగ్యుల మధ్య కార్యక్రమాలు జరుపుకుంటే మీరు నమ్మిన దైవానికి ఎంతో సంతోషకరం మీకు మీ కుటుంబానికి మంచి జరుగుతుంది కావున ఇలా జరుపుకోండి అని పిలుపునివ్వడం జరిగింది. అలాగే తన యొక్క కుమారుడు శ్రేయాంక్ యొక్క పుట్టిన రోజు వేడుకలను అనాధ వృధాశ్రమం లో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.

# ఎంఆర్ఎఫ్ కార్మిక సంఘం ఎన్నికల్లో కెపిఎస్ పులి గుర్తు అభ్యర్థి కొత్తగొల్ల చంద్రశేఖర్ విజయం



ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా మే 28

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణము ఎంఆర్ఎఫ్ పరిశ్రమ లో జరిగిన కార్మిక సంఘం ఎన్నికలలో కెపిఎస్. కార్మిక పోరాట సమితి పులి గుర్తు అభ్యర్థి కొత్త గొల్ల చంద్రశేఖర్ 139 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో మొత్తం 1603 ఓట్ల గాను 1575 ఓట్లు పోలయ్యాయి. అందులో

సి ఐ టి యు చుక్కారాములకు 445 ఓట్లు. కెపిఎస్ కొత్త గొల్లచంద్రశేఖర్ కు584 ఓట్లు బి ఎం ఎస్ కు 382. టి డబ్ల్యు ఎస్ కు 164 ఓట్లు రాగా తమ సమీప అభ్యర్థి సిఐటియు చుక్క రాములు పై 139 ఓట్ల మెజార్టీతో కెపిఎస్ పులి గుర్తు అభ్యర్థి కొత్తగొల్ల చంద్రశేఖర్ విజయం సాధించారు.

పరిశ్రమ ప్రాంగణంలో కార్మికుల సంబరాలు... కెపిఎస్. పులి గుర్తు అభ్యర్థి కొత్త గొల్ల చంద్రశేఖర్ గెలుపుపై పరిశ్రమ కార్మికులు పెద్ద ఎత్తున బాణాసంచ పేల్చి సంబరాలు జరుపుకున్నారు.





# మరికుంటలో 30న భగీరథ విగ్రహ ఆవిష్కరణ

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి జిల్లా కేంద్రంలోని తొమ్మిదో వార్డ్ మరి కుంటలో ఈనెల 30న భగీరథుని విగ్రహావిష్కరణ చేయనున్నట్లు జిల్లా అధ్యక్షులు మోడల తిరుపతయ్య సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క సాగర బంధువులు పాల్గొనాలని ఆయన తెలిపారు. జిల్లా నుంచి కాకుండా రాష్ట్రంలో సగర రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, ప్రధాన కార్యదర్శి గౌరిక సత్యం సాగర్, వనపర్తి స్థానిక ఎమ్మెల్యే మేగా రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, తదితల ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు. జిల్లాలోని ప్రతి ఒక్క సాగర బంధువులు మహిళా నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, యూత్ నాయకులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ భగీరథ మహర్షి కటోరమైనటువంటి తపస్సు చేసి దివి నుంచి భూమికి గంగను తీసుకొచ్చే ప్రయత్నం చేయడం జరిగింది. ఆ సందర్భంగా గంగామాత ప్రత్యక్షమై దివి నుంచి భువికి నేను నేరుగా వస్తే భూమండలం అల్లకల్లోలం అయితదని గంగా మాత భగీరథ మహర్షికి తెలపడం జరిగింది శివుడికి తపస్సు చేస్తే శివుని తలపై నేను గంగగా వాలి భూమి పైకి వస్తానని గంగామాత తెలపడం జరిగినది శ్రీ భగీరథుడు మళ్లీ శివుడికి ప్రత్యక్షం కావడం కోసం ఒంటి కాలుపై తపస్సు చేసి కటోరమైనటువంటి దీక్ష చేపడతాడు అప్పుడు శివుడు ప్రత్యక్షమై ఆ గంగను తన జటాజూటం పైకి తీసుకుని ఆ యొక్క నీరును సగరుల పైన పారిస్తానని భగీరథుని తపస్సుమిచ్చి చెప్పడం జరిగింది అప్పుడు గంగా మాత దివి నుంచి భువికి నీరుగా మారి రావడం జరుగుతుంది శివుడు ఆ గంగను తన శిరస్సుపై తీసుకొని అక్కడి నుంచి సగర వంశస్తులపై పారించడం జరుగుతది తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర సంగం ఉపాధ్యక్షులు చిలుక సత్యం సాగర్ వనపర్తి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పల్లె సత్యనారాయణ సాగర రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చీర్ల విష్ణు సగర వనపర్తి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు చీర్ల జనార్ధన్ సగర, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావుల నాగరాజు సాగర్, గొబ్బూరి చంద్రాయుడు సగర ఛీర్ల నాగేంద్రం సగర, టౌన్ యూత్ అధ్యక్షులు చీర్ల మహేష్ సాగర్, మర్రికుంట ప్రధాన కార్యదర్శి చీర్ల రాజు సగర కోశాధికారి మోడల శివసాగర్ ఉపాధ్యక్షులు యాదగిరి సాగర్ పట్టణ మాజీ అధ్యక్షులు చీర్ల పెదనాగులు సగర, అధ్యక్షులు చీర్ల ఆంజనేయులు. ప్రధాన కార్యదర్శి చీర్ల రాజు. గౌరవ అధ్యక్షులు చీర్ల నాగేంద్రం. కోశాధికారి మోడల్ శివ. ఉపాధ్యక్షులు మోడల్ యాదగిరి. చీర్లనాగ స్వామి. చీర్ల శ్రీనివాసులు. చీర్ల అయ్యన్న చీర్ల సత్యం చీర్ల నాగరాజు. మహేష్. గుంటి సుధాకర్. గుంటి మహేష్. రాజు. ఛీర్ల శాంతన్న సగర, తదితరులు పాల్గొన్నారు...

# 30 న ఉచిత క్యాన్సర్ మరియు హృదయ సంబంధిత వైద్య శిబిరం

## పేదప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## సదాశివపేట రోటరీ క్లబ్ అధ్యక్షులు ఓదెల ప్రభు గుప్త..

ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా మే 28

సదాశివపేట పట్టణంలో 30 శుక్రవారం నాడు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రవీంద్ర మాడల్ హై స్కూల్ నందు ప్రముఖ వైద్య నిపుణులు డా శివ కుమార్,డా.చంద్రశేఖర్ ,డా.కిషోర్ లఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ మరియు హృదయ సంబంధిత ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తూ నట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు ఓదెల ప్రభు గుప్తా బుధవారం నాడు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా గర్భాశయ రొమ్ము క్యాన్సర్



మరియు మధుమేహం హృదయ సంబంధించిన పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని. నిర్వహించు కున్న వారికి ఉచితంగా మందులు, తోపాటు వైద్యుల సలహాలు సూచనలు ఇవ్వబడును కావున ఇట్టి అవకాశాన్ని సదాశి వపేట పట్టణ గ్రామీణ పరిసరాలు వారు సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఇట్టి కార్యక్ర ˊమంలో ముఖ్య అతిథులుగా రోటరీయన్ శరత్చంద్ర గవర్నర్ , కలెక్టర్ శ్రీమతి వల్లూరు క్రాంతి . ఎమ్మెల్యే చింత ప్రభాకర్ . టీఎస్ ఐఐసి చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి , రోటేరియన్ రాజశేఖర్ వోదేల సలహాదారులు స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొనుచున్నారు ఇట్టి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయగలరని రోటరీ క్లబ్ సదాశివపేట అధ్యక్షులు ప్రభు గుప్త ఓదెల, ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ బుస్స, రోటరీ క్లబ్ డైరెక్టర్స్ వేణుగోపాల్, చీల మల్లన్న, వినోద్, రజిని,ప్రవీణ్,రాచన్న,లక్ష్మణ్, సాయి, రోటరీ సభ్యులు పిలుపునిచ్చారు.

# ఇందిరమ్మ మోడల్ హౌస్ ను పరిశీలించిన న్యాయవాది కోవూరి సత్యనారాయణగౌడ్

ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా మే 28

సంగారెడ్డి జిల్లా, జిన్నారం ఎంపీడీవో ఆఫీస్ లో ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌస్ ను సందర్శించి పరిశీలించిన న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎక్స్ సర్పంచ్ వెంకన్న , లక్ష్మణ్ యాదవ్ మరియు ప్రముఖ నాయకులు. ఈ సందర్భంలో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ మధ్యకాలంలో జహీరాబాద్ పర్యటనలో భాగంగా శ్రీ తూర్పు జయప్రకాశ్ రెడ్డి గారి ఉత్తర్వుల మేరకు జహీరాబాద్ సమీపంలో గల ప్రాంతంలో భూములను కోల్పోయిన నిరుపేదలకు సుమారు 5200 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అధికారికంగా ఇందిరమ్మ ఇండ్లను భూములు కోల్పోయిన వాళ్లకు ఇవ్వడం జరుగుతుందని తెలియపరచడం ఎంతో ఆనందదాయకంగా ఉందని అదేవిధంగా భూములు కోల్పోయిన వాళ్లకు తెలంగాణ





రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అధికారాన్ని తెలంగాణ ప్రజల కోసం ఉపయోగించుటకు న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ సంగారెడ్డి జిల్లాలోని జిన్నారం మండల ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి సూపర్డెంట్ మదనాల రఘు గారితో ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌస్ నిర్మాణ ప్రక్రియ గురించి చర్చించి ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ప్రత్యేక శ్రద్ధతో పేదోడి కలను నెరవేర్చడం కోసం నాణ్యత మైన కట్టడాన్ని పరిశీలించడం జరిగింది. ఈ యొక్క ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌస్ను సందర్శించిన వారందరూ సంతోషదాయకంగా వారి యొక్క భావాన్ని వ్యక్తపరిచారని తెలియజేశారు ఈ తరుణంలో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకొని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ తూర్పు జయప్రకాష్ రెడ్డి గారి దృష్టికి, %ఱ+××జ% చైర్మన్ శ్రీ తూర్పు నిర్మల జయప్రకాష్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి త్వరలో పనులు ప్రారంభించే విధంగా చూస్తామని తెలియజేశారు.